
తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శుక్రవారం 13 - 06 - 2025 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 1

## ఎమ్మెల్యే సామేల్ పదవికి రాజీనామా చేయాలి



ప్రజావారధి/శాలిగౌరారం

ప్రజా పాలన అంటూ ఎమ్మెల్యే మందుల సామేల్ పైసల వసూళ్ల పాలన చేస్తున్నారని శాలిగౌరారం బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న విమర్శించారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ లిక్కర్ వ్యాపారులను డబ్బులు ఇవ్వాలని బెదిరించి అడ్డంగా దొరికిన ఎమ్మెల్యే ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్నా నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా చేసిందేమి లేదన్నారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులకే కొబ్బరికాయ కొట్టి కాలం గడుపుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు నీతులు చెప్పి ఎమ్మెల్యేగా గెలవగానే సొంత పార్టీ నాయకులను ఏజెంట్లుగా పెట్టుకొని దందాలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారన్నారు. కమిషన్లపై కాకుండా ప్రజా పరిష్కారం, అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.

## మంత్రి శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజావారధి/శాలిగౌరారం

రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజనశాఖ మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరిని గురువారం శాలిగౌరారం మండలం మాదారం గ్రామ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోముల జనార్దన్, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు నోముల రవికుమార్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండలం తుడిమిడి గ్రామానికి చెందిన శ్రీలోజు లింగాచారి ఇటీవల మృతి చెందారు. లింగాచారిది నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చి రూ.35 వేల ఆర్థిక సాయాన్ని గురువారం లింగాచారి కుమారుడు నర్సింహాచారిక అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చెవుగాని శంకర్ గౌడ్, బండారు శేఖర్, బండి యాదగిరి, కొడిమాల శంకర్, గడ్డం వీరయ్య, బిక్కి రాజశేఖర్, గణేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.